కథ

# కానుక



**తటవర్తి రామచంద్రరావు**

. ఆరోజు రాత్రి కొంచెం ఆలస్యంగా ఇంటికి వచ )డు శ్రీకాంత్. భార్య పుట్టింటికి  ళ్లింది. ఇంటికి వచ్చి వంట చేసు: నే ఉత్సాహం లేక హోటల్లోనే ఏ ో తిన్నాననిపించుకుని ఇల్లు చేరుక న్నాడు.

పక్కింటావిడ ' ఏమండోయ్! మీకో కొరియర్ చ్చింది'' అని ఇంటి తాళం తీస్తు న్న చప్పుడయి అతనికిచ్చి వెళ్ళింది.

'తనకు కొరియర్ పంపేవాళ్ళెవరయి ఉంటారు చెప్మా!' అన్న ఆలోచనలో పడి ఆవిడకి థ్యాంక్స్ చెప్పి  ాట కూడా మర్చిపోయి ఇంట్లోకి గబగ ా నడిచాడతను. కవరు తెరిచేసరికి అపరి )తమైన చేతివ్రాత. పైగా దానికి జోడించి ఉన్న చెక్కు. ఆ చెక్కుమీద అంకెలు  ాసేసరికి అతను అదిరిపడ్డాడు. పాదాలు  రణికినట్టయి పడక్కుర్చీలో చటుక్కున  ాలబడ్డాడు. ఇంగ్లీషులో రాసివున్న ఉత్తరం అది.

డియర్ శ్రీ!

ఏడాది క్రితం ఒక వర్షం  ురిసిన రాత్రి నా జీవితంలోకి తొంగిచూశావు.  జీవితం ఇక ఒంటరిగా తెల్లవారిపోవాల్సిందేనన ను్న నన్ను కరుణించావు. నాపై నీ ప్రేమామృత ారలు కురిపించావు. ఆ ఒక్క రాత్రి భాగ్యానికి  సంపద కోసం ప్రతి ఆడదీ జీవితంలో కోరుక ుంటుందో అది నా ఒడిలో వెలిసింది. అందు  నీకు కృతజ్ఞతగా దీనితో ఒక కానుక. ప్లీజ్! స్వీకరించు. ప్రతిగా ఈ జీవితానికి నీ స్మృతులు చాల నాకు.

ఒక్కనాటి నీ 'డరోతీ'.

అది చదివేసరికి శ్రీకా త్‌కి ముచ్చెమటలు పట్టాయి. ఆ 'డరోతి' ఎ ో ఆ ఉత్తరంలోని సారాంశమేమిటో అర్ధంకాలే . పొరపాటున ఎవరి కవరో తనకి వచ్చిందని అ  ా ఇటూ తిప్పాడు. చెక్కుమీద తన పేరు స్పష్టం  ఉంది. కవరు మీద తన పేరు, అడ్రసులో పొల్లు ొరబాటులేదు. మరి దేమిటి?..మళ్ళీ చదివాడు. మరోసారి చదివాడు. కొంచెం కొంచెం దాని అర్ధం లీలగా స్ఫురించేసరికి అతనికి గొంతు పిడచకట్టిన ుయింది. ఆ ఉత్తరం అతని చేతుల్ని చుర్రుమ ిపించేంత వేడిగా ఉంది. అదృష్టవశా  సంగీత  ట్లో లేదు. ఆమె కనుక ఈ ఉత్తరం చదివి ఉంటే  పాటికి ఎంత రాద్ధాంతం జరిగి ఉండేది.

'సంగీత లేదు కదా' అన్న స్ఫురణకి వచ్చాక  ాస్త స్థిమితపడ్డాడు. గబగబా వెళ్ళి గ్లాసెడు మంచి  ళ్ళు తాగి వచ్చి ఆ ఉత్తరాన్ని నాల్గవసారి చదివాడు.

'ఏడాది క్రితం ఒక వర్షం కురిసిన రాత్రి' అన్న మాటలు చదివేసరికి ఒక సంవత్సరం క్రితానికి అతని మనసు వెళ్ళిపోయింది. జ్ఞాపకాల దొంతరలో నుంచి ఒకనాటి సంఘటన అతని ముందుకి తోసుకువచ్చింది.

క్షణం పాటు అతని గుండెలు దడ

దడలాడాయి. ఔరా! నిజ గా ఇలా జరిగి వుంటుందా? అసంభవం కాద పించేసరికి అతను తట్టుకోలేకపోయేడు. నిజం ట్చుకోవాలి. మరునాడు ఆఫీసులో కలిసి విద్యా గర్ని అడగవచ్చు. కాని అంతవరకూ ఆగటం త వల్లకాదు. వెంటనే ఇంటికి తాళం వేసి అప్పటికప్పు మ మోటర్‌సైకిలు మీద బయలుదేరాడు.

కాలింగ్ బెల్ కొట్టేసరికి ద్యాసాగర్ భార్య సుమతి తలుపుతీసి పలకరి పుగా చిరునవ్వు నవ్వింది. ''ఇంత రాత్రి చ్చారు. ఏమిటి విశేషం?''

లోపల్నుంచి ''ఎవరు?'' న్న సాగర్ గొంతు వినిపించింది.

''శ్రీకాంత్ అన్నయ్య వచ రండీ!'' అని కేక వేసి లోపలకి రమ్మని ఆహ్వాని ంది ఆమె.

''లేదమ్మా! ఓ సంగతి డితో అర్జంటుగా మాట్లాడాలి''

''లోపలకి వచ్చి మాట్లాడ న్చు కదా!''

''మా మాటలతో నీ నిద్ర వెడుతుంది''

ఇంతలో ఊడిపోతున్న లు గీని సరిగా చుట్టుకుంటూ వచ్చాడు సాగర్.

''ఏమిట్రా ఇంత రాత్రి వ వ్?''

''నీతో ఓ ఆఫీసు మేటర్ ర్జంటుగా డిస్కస్ చేయాలి. బట్టలు మార్చుకు రా! ఓ గంటలో వాడ్ని మళ్ళీ దింపేస్తానమ్మా, సారీ, ఏమనుకోకు...''

''ఇక్కడ...'' అని సాగర్ ర్ధకంగా అనబోయాడు.

''కాగితాలు బరువైనవి. అ దుకని నేనిక్కడికి తేలేదు''

''అంతర్జంటంటావా?''

''అవును. టైం వేస్టు చేయ వెంటనే రా'' అన్నాడు శ్రీకాంత్ అసహనంగా

సాగర్ బట్టలు మార్చుకోట నికి వెళ్ళాడు. అతనితో సంగీత క్షేమసమా రాల గురించి కబుర్లాడింది సుమతి.

మరో పావుగంటలో శ్రీ ంత్ ఇంటికి చేరారు మిత్రులిద్దరూ. '' ఏ ఆ కాగితాలు?'' అని అడిగాడు సాగర్ మట్టూ కల యచూస్తూ.

''వాటిని చూపించేదానికి ందు నిన్నో సంగతి అడగాలి. అలా కూర్చో ''

మిత్రుడి గంభీర స్వరానికి కాస్త తబ్బిబ్బవుతూ కూర్చున్నాడు సాగర్.

''ఏడాది క్రితం మనం హాబలేశ్వర్ సైట్ సీయింగ్‌కి వెళ్ళాము గుర్తుందా? ''

''అవును. అదెలా ర్చిపోతాం? హోరున వర్షం. తిరుగు యాణంలో పంజగని చేరేసరికి మోటారు కలు పాడైపో యింది. చీకటి. ఏదైనా హోటలుకి వెడదామం వే... అవి ఎక్కడున్నాయో తెలియదు. మన దగ్గ అంత డబ్బూ లేదు. అప్పుడు...''

''...ధైర్యం చేసి మనమో కాంపౌండులోకి వెళ్ళి తలుపు తట్టాము. ఆ ఇంటావిడ వచ్చి మన మీద దయతలచి వాళ్ళ ఔట్‌హౌస్‌లో ఉండ చ్చింది. అవునా?'' అని ఆపైన పూరించాడు శ్రీకాంత్.

''అవును''

''ఆవిడ పేరు డరోతీ!''

''ఏమో! నాకు గుర్తు లేదు''

''ఎందుకు గుర్తులేదు? ప్రొద్దున్న ఆవిడకి థేంక్స్ చెప్పి వెళ్ళిపోతున్నప్పుడు గేటుబైట నేమ్ ప్లేట్ చదివిచెప్పింది నువ్వే!''

''నేనా సంగతి అప్పుడే మర్చిపోయా!'' అని సాగర్ తల తిప్పుకున్నాడు.

''ఓహో! ఆ రాత్రి నేను నిద్రపోయాక నువ్వావిడ ఇంటికి వెళ్ళి తలుపు తట్టిన సంగతి కూడా మర్చిపోయావా?''

అవాక్కయిపోయాడు సాగర్.

''ఇంతకాలంగా ఈ టాపిక్‌ని ఎత్తనివాడ్ని ఇప్పుడు హఠాత్తుగా ఎందుకడుగుతున్నానా అని కదూ నీ కంగారు?''

''కాదు. నువ్వడక్కుండానే నేను చెప్పాల్సింది. నేను చెప్పలేదు. అది నా తప్పే!''

''వేలెత్తి చూపటానిక్కాదు నిన్ను పిల్చింది. నిజం తెల్సుకుందామని''

''నేను గది విడిచి వెళ్ళినప్పుడు ఎలా పడుకున్నావో తిరిగి వచ్చేదాకా అలాగే నిద్రపోతున్నావు. ఇన్నాళ్ళూ నీకా సంగతి తెలీదనుకున్నా. ఎన్నో సార్లు నీకు చెబుదామని నోటి చివరిదాకా వచ్చింది. కాని, ఏదో గిల్టీ ఫీలింగ్. చెయ్యకూడనిది చేసి ఘనకార్యం చేసినట్టు ఏం చెప్పను?''

''అలా అపరిచితమైన వాళ్ళింటికి అంతకు తెగించి వెళ్ళావు, ఆవిడేదయినా గొడవ చేసుంటే మన గతి ఏమైవుండేది?''

''ఛ! నేను దుర్బుద్ధితో అక్కడికి వెళ్ళలేదు. వర్షంలో తడవటం మూలానో ఏమో జ్వరం వచ్చింది. తెల్లారితే మనం వెళ్ళిపోవాలి. ఈ జ్వరం ఎక్కువైతే ఎక్కడ ఇబ్బందవుతుందో అని మాత్రకోసం కిట్‌లో వెతికా. కాని కనిపించలేదు. పరిచయమైనప్పుడు ఆవిడో మాటంది. 'మీరు రాత్రిక్కడ ఉంటే నలుగురూ నాలుగు మాటలంటారు. మీకభ్యంతరం లేకపోతే ఔట్‌హౌస్‌లో మీరుండచ్చు. అక్కడ శుభ్రంగానే ఉంటుంది. ఏమైనా కావాలంటే అడగండి' అని మనకి తాళం చెవులిచ్చింది. ఆ మాటలు గుర్తొచ్చి ధైర్యం చేసి వెళ్ళి తలుపు తట్టాను''

''ఊ! తర్వాత?''

''వచ్చిన పని చెప్పాను. ఆమె నా వొళ్ళు

## రాకెంతో ఇష్టం

గ్లామర్ హీరోయిన్ ముద్రపడ్డాక సాదాసీదా క్యారెక్టర్లు చేయడానికి హీరో, హీరోయిన్లు అంతగా శ్రద్ధ చూపరు. అందుకేనేమో కొన్ని అవకాశాలని వారు తిరస్కరిస్తుంటారు. అందాలతార ఆర్తి ఛాబ్రియా గ్లామర్ తారగా తనకంటూ ఒక ఇమేజ్‌ని సాధించినా తనకిష్టమైన పాత్రలొస్తే ఇమేజ్ చట్రంలో వాటిని బంధించనంటోంది. ఇందుకు గాను ఆమె 'రాజాభయ్యా' చిత్రంలో పోషిస్తున్న మానసిక వికలాంగురాలి పాత్రని ఉదాహరణగా చూపిస్తోంది. ఈచిత్రంతో పాటూ తనకింకా ఎన్నో అవకాశాలున్నాయని చెబుతున్న ఆర్తికి ఏ పాత్రలోనైనా ఇమిడిపోయి నటించడం అంటే ఎంతో ఇష్టంట. గోవిందా హీరో అయిన ఈచిత్రం తనకి మంచి పేరు తెస్తుందని అంటోంది.



పట్టుకుచూస్తుందని నే గ్రహించలేదు. నాకు భాగా జ్వరంగా ఉంది. ఆమె చల్లని చేయి చెప్పింది. నీ గురించి అడిగింది. నిద్రపోతున్నావని చెప్పాను. నా జ్వరం సంగతి నీకు తెలియదని చెప్పాను.

పగలంతా వర్షంలో బండిని డ్రైవ్ చేశావని పాపం అలసిపోయి పడుకున్నాడని చెప్పాను. ఆమెను ఇబ్బంది పెడుతున్నందుకు సారీ చెప్పాను. నేనేదీ కల్పించలేదు. నిజం చెప్పాను.

ఆమె నమ్మింది. వేడి వేడి పాలు, మాత్ర ఇచ్చింది. వెళ్ళొస్తానని బయలుదేరా. తీరా తలుపు తీస్తే మళ్ళీ హోరున వర్షం.

ఆ వర్షంలో తడిస్తే మరింత ప్రమాదం.. వద్దని దీవానుమీద కాసేపు పడుకోమని చెప్పింది. వద్దు వద్దన్నా ఆమె వినలేదు. గొడుగు ఇస్తే వెళ్ళిపోతానన్నా. ఆమె ఒప్పుకోలేదు..ఇక ఆమె మాట తీసేయలేక కళ్ళు మూసుకుని పడుకున్నా. కాసేపటికి నిజంగానే నిద్రపట్టేసింది..''

''ఆ తర్వాత?''

''ఎంత సేపైందో తెలీదు. మెలకువ వచ్చేసరికి నా పక్కనే ఆమె కూర్చుని నావైపు చూస్తూ కనిపించింది. ఆ చూపుల్లో కరుణ, వాత్సల్యం తొణికిసలాడాయి. ఎలా వుందని అడిగింది. ఆ మాటల్లో ఆప్యాయత, అభిమానం కనిపించాయి. నిజంగానే నాకు జ్వరం బాధ తలనెప్పి తగ్గిపోయాయి.''

ఆ తర్వాత ఆమె మాట్లాడింది. అతను వింటూ ఉండిపోయాడు. ఎన్నో మాటలు. రెండేళ్ళ నాడు యాక్సిడెంట్‌లో ఆమె భర్త మరణించాడు. పెళ్ళైన నాలుగేళ్ళకే దుర్భరమైన వైధవ్యం. ఒంటరి జీవితం. ఆమె ఆస్తి, అందం చూసి అనేకమంది ఆమె వెంటబడ్డారు. ఆమెను ఆమెగా ప్రేమించి అభిమానించే వాళ్ళెవరూ కనిపించటం లేదు. ఎవరిచేతా వేళ్ళెత్తి చూపించుకోలేక ఇలాగే నివురుగప్పిన నిప్పులా బ్రతుకుతోంది. ఇన్నాళ్ళకి అతని ఎదురుగా కూర్చునే సరికి ఎవరో ఆత్మీయుడు దొరికినట్టనిపించింది. మనసులో కుండుగట్టిన వ్యధని కరిగించుకుంటున్నానంది. అతను ద్రవించిపోయాడు. అప్రయత్నంగా ఆమె చేతిని తనలోకి తీసుకుని ఓదార్పుగా నిమిరాడు. ఆమె చెప్పలేనివి ఆమె నుంచి తరలి వచ్చిన పరిమళం చెప్పింది. ఆమె మార్చుకు వచ్చిన నైటీ దాచీదాచని ఆమె అందాలను విరజిమ్మింది. వాళ్ళిద్దరి మధ్య కాలం స్తంభించింది. అదొక బలహీనమైన క్షణం. ఏదో ఆకర్షణ అతన్నామె వైపు లాక్కుపోయింది. ఆమె కన్నీటిని తుడిచిన వ్రేళ్ళే ఆమె తనువును స్పృశించాయి. ఆ తర్వాత ఏమైందో అతనికి స్పృహలేదు. తెలివి తెలిసేసరికి బయట వర్షం కూడా వెలిసింది!

''...నేను తిరిగి వచ్చేసరికి నువ్వింకా అలాగే నిద్రపోతున్నావు. అప్పటికప్పుడు నిన్ను లేపి జరిగిందంతా నీకు చెప్పేద్దామనుకున్నా. నీకు చెప్పవద్దని ఆమె అనలేదు. నా గురించి నీకేం చెప్పినా ఫర్వాలేదు. నువ్వు నా స్నేహితుడివి కనుక. కాని, ఆమె నన్ను నమ్మి నాకెన్నో స్వవిషయాలు చెప్పింది. అవి నీకు చెప్పవచ్చా? ఏమో, నేనా సందిగ్ధంలోనే ఉండిపోయా. అప్పుడు కాదు కదా తర్వాత కూడా నీకు చెప్పే ధైర్యం చాలలేదు. అలా జరక్కుండా ఉంటే బావుండేదని మధనపడేవాడ్ని. క్రమక్రమంగా ఆ సంగతిని మర్చిపోయాను

''కాని డరోతీ మర్చిపోలేదు'' అంటూ ఆమె ఉత్తరాన్ని అందించాడు శ్రీకాంత్.

ఉత్తరం చదువుతూంటే సాగర్ ముఖంలో రకరకాల రంగులు మారాయి. ''ఆమె చాలా మంచిది. మరొకరైతే మా ఇంటికి తిన్నగా వచ్చి ఇది నీ బిడ్డ అని గొడవ చేసుండేది. అంతెందుకు ఈ ఉత్తరమే సుమతి చేతిలో పడివుంటే? ఓ

## నిజాయితీ

'ఏంటిలా' అంటూ అందరూ ఏడిపించిన సోనాలీబెంద్రే పెళ్ళయ్యాక చాలా పరిణతి చెందిన నటిలా మాట్లాడుతోంది. బాలీవుడ్ అంటే తనకెంతో ఇష్టం అని చెప్పే సోనాలీ తమ ఫ్యామిలీ లైఫ్ చాలా బావుంటోందంటోంది. ఓ సినిమాలో హీరోయిన్‌గా సెలెక్ట్ అయ్యేముందు ఎన్నో అంశాల్ని తాను పరిశీలిస్తానని చెప్పే సోనాలీ అమోల్ పాలేకర్ చిత్రం 'అనాహత్' తర్వాత తనకిప్పుడు ఏ ఆఫర్లు లేవని నిజాయితీగా చెబుతోంది. ఆమె అభిమానులు, శ్రేయోభిలాషులు మాత్రం ఇలా చెప్పడం మంచిదికాదంటున్నారు. సినిమాలో తన క్యారెక్టర్‌తో పాటూ రెమ్యూనరేషన్‌కీ కూడా తాను ప్రాధాన్యతనిస్తానని చెప్పే సోనాలీ కెరీర్ ప్లానింగ్‌లో ఉంది.



గాడ్.. ఎంత ప్రమాదం తప్పింది! నువ్వు నా స్నేహితుడివి కనుక నన్ను రక్షించావు!''

''అది సరే, నీకు రావాల్సిన ఉత్తరం నా పేర్న రావటమేమిటి? కొంపదీసి నీ పేరేమిటని అడిగితే నా పేరు చెప్పావా?''

''ఛ! అంత నీచుడిననుకున్నావ్రా?''

''ఉడుక్కోకు ఊర్కే అన్నా! నీ పేరుండాల్సిన చోట నా పేరుందంటే ఎక్కడో గడబిడ జరిగింది''

కొన్ని క్షణాలాలోచించాడు సాగర్. ''నేను వెళ్ళిపోతూంటే నాకభ్యంతరం లేకపోతే నా అడ్రెసు ఇవ్వమని అడిగింది.

అప్రయత్నంగానే నా జేబులోంచి నా విజిటింగ్ కార్డొకటి తీసి దాని వెనకాల మీ ఇంటి అడ్రెసు రాసిచ్చాను. ఆ వారంలోనే మేము ఇల్లు మారబోతున్నామని నీకు తెల్సుగా! అప్పటికప్పుడు తోచి చేసిన పని అది.

సుమతికి తెలియకుండా ఉంటానని కాదు, డరోతీ నిజంగా మళ్ళీ నన్ను కాంటాక్ట్ చేస్తుందనీ కాదు. ఇక పేరంటే ఆమె నన్నడగనూ లేదు.

నేను చెప్పనూ లేదు. ఏదో పొరపాటువ నా కార్డుల్లో నీ కార్డు మిక్సప్ అయిపోయుంటుంది.

ఈ ఉత్తరాన్ని బట్టి చూస్తే అంతే జరిగి వుండాలి. గాడ్‌ప్రామిస్!''

''సరేలే! అంత పెద్ద ఒట్టుపెట్టనక్కర్లేదు కాని... ఆ రాంగ్‌కార్డ్ మూలంగానే ఆ ఉత్తరం మీ ఆవిడ చేతిలో పడకుండా బ్రతికిపోయావ్!''

గాఢంగా నిట్టూర్చాడు సాగర్. ''ఆ మాటలు నిజం! ఈ సంగతి డరోతీకు కూడా తెల్సివుండదు!''

''ఆమె మనకో చిక్కు తెచ్చిపెట్టింది''

''ఏమిటీ?''

''ఆ ఉత్తరంలో రాసిన కానుక ఏమిటనుకుంటున్నావు? నీకని డబ్బు పంపింది''

''ఛ! ఆమె దగ్గర్నించి నేను డబ్బు తీసుకోవటమేమిటి?'' అన్నాడతను బిడియంగా.

''నువ్వడగలేదు. ఆమె ఇచ్చింది. తనకాజన్మాంతం గుర్తుండిపోయే బహుమతినిచ్చినందుకు నీకో చిన్న కానుక!'' అని శ్రీకాంత్ పరిహాసంగా నవ్వాడు.

సాగర్ నవ్వులో అపరాధభావం. ''నిజం చెప్పాలంటే... మనిద్దరికీ చెందాలి ఆ కానుక''

''ఒరేయ్! నన్నీ రంగంలోకి దించకు. నాకేం సంబంధం లేదు''

''అదెలా? నువ్వు లేకపోతే నేనక్కడ్నీ మహాబలేశ్వర్ వెళ్ళుండేవాడ్ని కాదు. నీ ప్రోద్బలంగానే పంజగనిలో దిగాము. ఇందులో ఏం జరిగినా మనం పంచుకోవాల్సిందే!''

''అంతలావుపాటి స్నేహమున్నవాడివి నువ్వొక్కడివే ఆమె ఇంటికి వెళ్ళి తలుపెందుకు తట్టావు?'' అన్నాడు వేళాకోళంగా.

''జ్వరం వచ్చింది నాకు కనుక. సర్లే మనకి తగాదా ఎందుకు? సుమతికీ, నాకూ మధ్య ఎలాంటి గొడవలూ రాకుండా నన్ను కాపాడావు. న్యాయంగా ఆ కానుక నీకే అందాలి. దాన్ని నీకే ఇస్తాను''

''నువ్విచ్చేదేమిటి? నీ రాంగ్ కార్డ్ ధర్మమా అని డరోతీ చెక్కు నా పేరనే పంపింది!''

ఇద్దరూ కాసేపు పకపకా నవ్వుకున్నారు.

''నువ్విస్తానన్నా నాకొద్దురా బాబూ! ఆ చెక్కు నా బ్యాంకులో వేస్తే ఇంకేమైనా ఉందా? ఇన్‌కమ్ టాక్స్ వాళ్ళు నా ఇంటిమీద పడచ్చు. లేక మా సంగీతయినా నీకింత డబ్బెక్కడిదని నాడొక్క చీరేస్తుంది!''

''ఎందుకు?''

''ఓహో! నీకింకా చెక్కు సంగతి తెలీదు కదూ! ఇంద చూడు'' అని నీరసంగా నవ్వుతూ అందించాడు శ్రీకాంత్.

సాగర్ నోరు తెరిచింది తెరిచినట్టే ఉండిపోయింది.

''ఎంత?''

''డరోతీ ఎక్కడో పొరపాటు చేసింది''

''లేదు. అక్షరాల్లో కూడా అదే ఎమౌంటు!''

★ ★ ★

వారం రోజులు పోయినా ఆ చెక్కునేం చేయాలో తోచలేదు వాళ్ళకి. సంగీత ఇంకా ఊర్నించి రాలేదని... ఆదివారం కదాని శ్రీకాంత్‌ని భోజనానికి పిలిచింది సుమతి. ముగ్గురూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ఆమె చేసిన స్పెషల్స్‌తో విందునారగించారు.

''సంగీత కూడా ఉంటే ఎంతో బావుండేది'' అంది సుమతి.

''వాళ్ళక్కయ్యకి సూడిదలిస్తున్నారని వెళ్ళిందా! వాళ్ళన్నయ్యకి పెళ్ళిచూపులకని ఉండిపోయిందిట.

చూస్తే కాబోయే వదినకి సూడిదలిచ్చే వరకూ అక్కడే ఉండేలా వుంది!''

''మరి తన సూడిదల మాటో!'' అని నవ్వింది సుమతి.

''ఆ ఎమ్మే పరీక్షలయ్యేవరకూ పిల్లలొద్దనుకుంటున్నారుగా! లేకపోతే ఆ ముచ్చటా తీరేది'' అన్నాడు సాగర్ మందహాసం చేస్తూ.

''ఇంతకీ చెల్లాయి పుట్టింటికి వెళ్ళేదెప్పుడు?''

శ్రీకాంత్ ప్రశ్నకి సిగ్గుపడి వక్కపొడి తెచ్చేవంకన లోపలికి వెళ్ళింది సుమతి.

''ఆ ముచ్చటా తొందర్లోనే ఉంది.

వాళ్ళమ్మగారు మా అమ్మగారు వచ్చాక అప్పుడు!''

తమలపాకులకి సున్నం రాసి తెచ్చి ''ఏమిటన్నయ్యా ఈమధ్యన ఏదైనా కథ రాసారా?'' అడిగింది సుమతి.

శ్రీకాంత్ కథారచయిత.

కేవలం ప్రస్తావన మారుద్దామని ఆమె అలా అడిగినా చటుక్కున ఏదో స్ఫురించింది అతనికి. ''రాసానమ్మా! కాని అది అసంపూర్తిగా ఉండిపోయింది దాన్నెలా పూర్తిచేయాలో తోచటం లేదు''

భార్యాభర్తలిద్దరూ ముఖముఖాలు చూసుకున్నారు. ''ఏమిటా కథ?'' అని కుతూహలంగా అడిగింది సుమతి.

తమ జీవితంలో అంతవరకు జరిగిన 'డరోతీ' జీవిత కథనే తన కల్పిత కథగా చెప్పుకువచ్చాడు శ్రీకాంత్. సాగర్‌కి కళ్ళతోనే అభయమిచ్చి, ఆ కథకి కావల్సిన మార్పులు చేస్తూ వర్ణించాడు. మహాబలేశ్వర్ బదులు ఊటీ వెళ్ళినట్టు, కథానాయకుడొక్కడే వెళ్ళినట్టు, అక్కడ విపరీతమైన పరిస్థితుల్లో ఆమెతో అతనికి పరిచయమైనట్టు, బలహీనమైన క్షణాల్లో ఇద్దరూ కలిసినట్టు చెప్పాడు. ఎన్నో రొమాంటిక్ కథలు రాసిన శ్రీకాంత్ అలాంటి సన్నివేశాన్ని సృష్టించటం సుమతికేమాత్రం ఎబ్బెట్టనిపించలేదు.

''ఆ తర్వాత ఏమైంది? ఆమె క్రిస్టియన్... అతను హిందూ! వాళ్ళ పెళ్ళికి ఎలా సాధ్యమా అని కదా'' అతని సమస్య తనకర్థమైనట్టు నవ్వింది సుమతి.

''కాదు. ఇక్కడ సమస్య వాళ్ళ పెళ్ళి గురించి కాదు. అనుకోకుండా జరిగిన సంఘటన అది. అయినా అతను తననే పెళ్ళి చేసుకోవాలని ఆమె ఆశించలేదు.

మళ్ళీ ఆమె దగ్గరకి వెళ్ళవల్సి వస్తుందని అతనూ అనుకోలేదు. అయితే ఏడాది తర్వాత ఆమె దగ్గర్నించి అతనికో ఉత్తరం వచ్చింది. తనకో బిడ్డ పుట్టాడని!''

సాగర్ ఇబ్బందిగా కుర్చీలో కదిలాడు. కాని సుమతి కుతూహలాన్ని ఆపుకోలేక కుర్చీ అంచుకి జరిగి ''అప్పుడేమైంది?'' అని అడిగింది.

''తన ఒంటరి జీవితంలో ఒక ఆశాకిరణం ఉదయించటానికి కారకుడైన అతనికి కృతజ్ఞతగా ఆమె ఒక కానుక పంపించింది.

తన జీవితానికి అతని స్మృతులు తప్ప తనకేమీ అక్కర్లేదంది.

ఇప్పుడా కానుకని అతను స్వీకరించాలా వద్దా - అదీ సమస్య!'' అని ఎఫెక్టుకోసం ఆగాడు శ్రీకాంత్.


''ఏమిటా కానుక?''

''పది లక్షల చెక్కు!''

ఒక్కసారిగా గుండెల మీద చేతులు వేసుకొని ''మైగాడ్! అంత డబ్బా?'' అంది సుమతి సంభ్రమాశ్చర్యాలతో.

లోలోపలి కంగారును అణచుకుంటూ ''అలాంటిది ఎక్కడా జరగదు. నీ కథ అబ్సర్డ్‌గా ఉంది!'' అన్నాడు సాగర్.

ఆ గుమ్మడి కాయల దొంగ అవస్థని చూసి తనలో తను నవ్వుకుంటూ ఆచితూచి అన్నాడు శ్రీకాంత్ ''ఆమె



ఆగర్భ శ్రీమంతురాలు. ఆమె కా డబ్బు పెద్ద లెక్క లోకి రాదు''

''ఎవరో ముక్కూ మొఖ తెలియని మనిషికి అంత డబ్బివ్వటం అసంభవం''

''అతను ముక్కూ ము ం తెలీని మనిషి కాడు. కుంతికి కర్ణుడిని ప్రసా ంచిన సూర్యభగవా నుడితో ఆమెకు సమానం!''

సైప్ స్మోక్ తిరుగుతున్నా సాగర్ ముఖంమీద ముచ్చెమటలు పడుతున్నాయి

''ఏ కథ ఏమీ బాగాలేదు 'రేపు ఆఫీసులో నీ పనిపడతా!' అన్నంత ఉక్రోష ంగా అన్నాడు.

''వాడి సంగతికేం కాని. . నీకేమనిపిస్తోందో చెప్పమ్మా. ఆ చెక్కుని అత ం చేయాలి'' అని సాధ్యమైనంత మార్దవ స్వరంతో అడిగాడు శ్రీకాంత్.

ఏం చెప్పాలా అన్నట్టు పె వులు తడిచేసుకుం టోంది సుమతి.

''కథ మొదలుపెట్టినప్పు డు ఇలాంటి సన్ని వేశం వరకూ వస్తుందని నే ూ ఊహించలేదు. కాని అలాగే జరిగితే ఏం చే యాలి- అన్న స్టేజికి వచ్చేసరికి నా కలం ముం ుకు సాగలేదు. ఒక మంచి పాఠకురాలిగా చక్క ి మలుపుని నువ్వే సజెస్టు చెయ్యి!''

''అనుకోని ఆ సంఘ న మినహా వ్యక్తిగా అతను చాలా మంచివాడు. అలాంటప్పుడు ఆ చెక్కుని ఏక్సెప్ట్ చేయటం ఋ వ్యం కాదు. అందు కని దాన్ని చింపేస్తాడు!''

''ఫైన్! నేనూ అలానే రాద్దామనుకున్నాను. కాని చింపేసినంత మాత్రాన అతని సమస్య తీరదు. చెక్కుని ఎన్‌క్యాష్ చేసుకోలేదు కనుక పోస్టులో మిస్సయిపోయిందే మోనని ఆమె మరో చెక్కు పంపించవచ్చు! అప్పు డు?''

''ఆ మాటా నిజమే. ఆ డబ్బుని ఏ ధర్మ కార్యానికైనా అతను దానం చే స్తే?''

''ఉహు! అదీ అంత సు భం కాదు.

ఒకసారి బ్యాంకులో అంత డబ్బు జమ అయితే ఇన్‌కమ్ టాక్స్ వాళ్ళు కూపీ తీస్తారు. దీంతో వాళ్ళిద్దరి ఉన్న సంబంధం బయటపడే ప్రమాదం ఉంది. అతన్ని కష్టపెట్టాలని ఆమె ఈ పని చేయకపోయినా, ఉద్యోగం చేసు కుంటున్న వాడికి ఎంత అప్రదిష్ఠ! అదీగాక అన్ని లక్షలు ధర్మం చెయ్యటం కూడా అంత సులువు కాదు. అయినవాళ్ళు కానివాళ్ళు ఆరాలు తీస్తారు. ఏవో అవినీతి పనులు చేసి సంపాదించినవే అని అభాండాలు వేస్తారు. డబ్బంతా ఖర్చు యిపోయినా... ఇంకా డబ్బు తెమ్మంటూ కొందరు వెంటపడినా పడమ్మ.

అంచేత ఆ చెక్కుని బ్యాంకులో వెయ్యటం, డబ్బు తియ్యటం అతన్ని కష్టాలపాలు జేస్తుంది!''

సుమతి నెర్వస్‌గా నవ్వింది ''పెద్ద చిక్కే వచ్చిందే''

''ఈ కథని ఎలా ముగించాలో నువ్వే చెప్పి పుణ్యం కట్టుకో చెల్లాయ్!''

అతని కంఠంలో తొణికిసలాడిన వాత్సల్యానికి ఆమె చకితురాలైంది.

''నిజంగా నాకంత శక్తి ఉందని నమ్ముతున్నారా అన్నయ్యా!'' ఆమె కంఠంలో ఆర్ద్రత.

''అవునమ్మా! నా కథానాయకుడు ఉత్తముడు. అతని కేరెక్టరు దెబ్బతినకుండా ఈ సమస్యకి పరి ష్కారం దొరకాలి.

అతని వ్యక్తిత్వానికి న్యాయం చేకూర్చిన తృప్తి నాకు లభించాలి. నా కథల్ని విమర్శించే మంచి పాఠ కురాలివి నువ్వు. నీక్కావాల్సినంత టైము తీసుకో!''

★ ★ ★

''ఎక్కడ నన్ను అనుమానిస్తుందోనని హడలి చచ్చాను'' అన్నాడు సాగర్ మర్నాడు ఆఫీసులో కలి సినప్పుడు.

''ఏం? నేను వెళ్ళాక నిన్నేమైనా అడిగిందా?'' అన్నాడు శ్రీకాంత్.

''లేదు. నువ్వు కల్పించిన కథేనని నమ్మేసింది. అందుకే రాత్రి నాతో మాట్లాడకుండా తన ఆలోచ నల్లో తానుంది. నిజంగా తను పరిష్కారం చెప్పా లనే ఇంత కథ అల్లావా?''

''అవున్రా! సమస్యలో ఉన్నది మనం. ఒక్కో సారి మనకి సరైన పరిష్కారం తట్టదు.

బయట నిలబడి ఆలోచించే వాళ్ళకి సమయ స్ఫూర్తి ఉంటే చక్కని సొల్యూషన్ కనిపించ వచ్చు!''

ఆ సాయంత్రం సాగర్‌తో ఇంటికి వచ్చిన శ్రీకాంత్‌ని చిరునవ్వుతో ఆహ్వానించింది సుమతి.

''నీ ముఖం చూస్తూంటే నీకో మంచి ఐడియా తట్టినట్టుంది!''

''ముందు టిఫిన్ తినండి''

టిఫిన్ తింటున్నాడే కాని ఎర్రబడిన ముఖంతో తల దించుకున్నాడు సాగర్. అతని అదృష్టవశాత్తు సుమతి దృష్టంతా శ్రీకాంత్‌పైనే వుంది.

''ఇప్పుడు చెప్పమ్మా!'' అన్నాడతను ఖాళీ ప్లేటుని టేబిల్‌మీద పెట్టేస్తూ.

''మీ కథలోని పాత్రలు రెండూ చాలా ఉత్తమ మైనవి. వారి ఉదారతలో ఎవరికీ హెచ్చుతగ్గులు ఉండకూడదు. అవునా?''

సుమతి మాటలకి నిజంగానే అంత మంచి పాత్రలతో ఒక చక్కని కథ రాయాలని అప్పటిక ప్పుడు అనిపించింది శ్రీకాంత్‌కి.

''అవునమ్మా! ఎవరి మనసూ నొచ్చుకో కుండా ఆ సమస్యకి పరిష్కారం దొరకాలి''

''బిడ్డ పుట్టిన ఆనందంలో తన కృతజ్ఞత తెలు పుకోవాలని ఆమె అలా చేసిందే కాని అతన్ని ఇబ్బంది పెట్టాలని కాదు.

అసలలాంటి సమస్య అతనికి వస్తుందని ఆమె ఊహించి ఉండదు. అంచేత అతనే ఆమె దగ్గరకి వెళ్ళి తన పరిస్థితి ఏమిటో చెప్పాలి!''

మిత్రులిద్దరూ దాదాపు ఉలిక్కిపడి ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

''అంటే?'' అన్నాడు శ్రీకాంత్ ముందు తేరుకుని.

''తన కానుకని తన జ్ఞాపకార్థంగా అతను స్వీక రిస్తే చాలని ఆమె అనుకుంది.

అంతకుమించి ఆమె ఇంకేమీ అతన్నించి ఆశిం చలేదు. అలాంటప్పుడు తనని మాతృమూర్తిగా చేసిన మనిషి తనని చూడటానికి వస్తే ఆమె ఎంత ఆనందపడుతుంది! తన అంశ పంచుకు పుట్టిన బిడ్డకి ఆ చెక్కుని తన కానుకగా అందించి అతను స్వయంగా ఆశీర్వదిస్తే ఇంకెంత ఉదాత్తంగా ఉంటుంది!''

★ ★ ★




వారం తిరక్కుండా మిత్రుల్ని తీసు కుని పంజగని వైపు మళ్ళీ పరిగెత్తింది హీరోహోండా! చల్లని గాలికి సేదతీరిన వాళ్ళ మనసుల్ని ఉత్సాహపూరితం చేస్తోంది.

''ఒరేయ్ శ్రీ! నీ జేబులో చెక్కు భద్రంగా ఉంది కదూ!'' అని అడిగాడు సాగర్.

''ఇప్పటికది నాలుగోసారి అడ గటం!''

తన సమస్యని తీర్చిన మిత్రుడ్ని ప్రేమగా కౌగిలించుకున్నాడు సాగర్.

☆